18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 26 సెప్టెంబర్ 2024 పేజీలు : 10

# ఆయిల్‌పామ్ సాగుతో రైతన్నలకు అధిక లాభాలు

★చల్లంపల్లిలో ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): యిల్ ఫామ్ సాగుతో రైతన్నలకు అధిక లాభాలు ఉంటాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ పంటకు చీట పీడల బెడద, ఇతర పశువుల బెడద తక్కువగా వుండడంతో పాటు ఈ పంట సాగుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిచ్చి రైతులకు రాయితీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి చెందిన మాదగారి శేఖర్ వ్యవసాయక్షేత్రంలో బుధవారం ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 2లో

## కనిపించడం లేదని వస్తే

# కంటిలో గ్లైకోమ్ తొలగించారు

▶▶ షాద్‌నగర్ తులసి కంటి ఆసుపత్రిలో ఘటన ▶▶ ఆసుపత్రి ముందు బాధితుల ఆందోళన






షాద్‌నగర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25) : కన్ను సరిగ్గా కనపడటం లేదని ఆసుపత్రికి వస్తే వారు చేసిన చికిత్స అతడిని పూర్తి అందత్వంలోకి పంపించింది షాద్ నగర్‌లోని తులసి కంటి ఆసుపత్రిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలం చిన్న రేవల్లి గ్రామానికి చెందిన రాములు అనే వృధ్ధుడు కంటి చూపు మందగించడంతో గ్రామంలోని ఆర్ ఎం పి డాక్టర్ సలహా మెరకు షాద్‌నగర్‌లోని తులసి కంటి ఆసుపత్రికి జులై నెలలో వైద్యం కోసం వచ్చాడు. ఆసుపత్రిలో ఉన్న కంటి డాక్టర్ ఆసిపుల్లాసిద్ధిఖి అతనికి కంటి పరీక్షలు నిర్వహించి కన్ను పైన పొర ఉందని కంటి ఆపరేషన్ చేయాలని చెప్పడంతో రాములు ఆపరేషన్ చేయించుకున్నాడు. సర్జరి పూర్తి అ య్యాక పరీక్షించిన డాక్టర్ అధి ఫెలయ్యిందని గ్రహించి హుటాహుటిన హైదరా బాద్ లోని మరో ఆసుపత్రికి తరలించారు. మిగతా 3లో

## మూసీ పరివాహక ప్రాంతాల

# పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

▶▶ అర్హులైన వారిని గుర్తించి వివరాలు సేకరించాలి ▶▶ అధికారులకు కలెక్టర్ కె.శశాంక సూచన ▶▶ రాజేంద్రనగర్ రెవెన్యూ అధికారులతో సమావేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25) : మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినందున దాని పరివాహక ప్రాంతాలలో నివాసముండే అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకని వారి వివరాలు సేకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివసించే వారికి భరోసా కల్పించేందుకు అధికారులు వారికి నచ్చ చెప్పాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ మండల రెవెన్యూ కార్యాలయంలో మూసీ ప్రక్షాళన, మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలోని గండిపేట్, రాజేందర్ నగర్ మండలాల్లోని మూసీ పరివాహక ప్రాంతాలలో 332 నిర్మాణాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. మిగతా 2లో

## ఆర్గానిక్ వ్యవసాయంతో

# ఎంతో మేలు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): రైతులు వాణిజ్య పంటలతో పాటుగా అంతర పంటగా చిరుధాన్యాలను పండించడానికి మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. బుధవారం పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధిలోని దోర్నాలపల్లి, బాస్ పల్లి గ్రామాల్లో పర్యటించారు. వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్గానిక్ పద్ధతిలో చిరుధాన్యాల పెంపకం చేపడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పర్యటించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు వాణిజ్య పంటలతో పాటుగా చిరుధాన్యాలను కూడా పండించాలని అన్నారు. మిగతా 3లో

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

▶▶ వికారాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ▶▶ మర్పల్లిలోని ప్రతి వెంచర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారు ▶▶ పట్లూర్ మాజీ ఎంపిటిసి భర్త సురేష్



వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వికారాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అర్ధ సుధాకర్ రెడ్డి హెచ్చ రించారు. మంగళవారం ఒక కేసు వ్యవహారంలో మర్పల్లి పోలీస్ స్టేషన్ దగ్గర వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేశారన్నారు. దానిని వ్యతిరేకిస్తూ బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మర్పల్లి, వికారాబాద్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామ శివారులో ఒక అనుమానస్పద డెడ్ బాడీ దొరికిందన్నారు. దాని విచారణలో భాగంగా పోలీ సులు ఆ డెడ్ బాడీ రామయ్య దిగా గుర్తించారని, చని పోయిన రామయ్యను చివరి సరిగా కార్లో ఎక్కిం చుకొని వెళ్లిన వారి దాయదులు ఇద్దరిని పోలీసులు ఇంట్రగేషన్ చేశారని తెలిపారు. దీనికి అక్కడి లోకల్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు రాజకీయ రంగు పులిమి కాంగ్రెస్ డౌన్... డౌన్, స్పీకర్ డౌన్ డౌన్ అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మిగతా 3లో

సూర్య

గురువారం
26 సెప్టెంబర్ 2024

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత

## – స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో కలెక్టర్ శశాంక






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25) : పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి కోదండ రామచంద్ర స్వామి దేవాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత సేవా హీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి అరకిలో చెత్తను సేకరించడం జరుగుతుంది అని, సేకరించిన చెత్త నుండి తడి పొడి చెత్తను వేరు చేసి రిసైకిలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి పరిసరాలను, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని అన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలను కలెక్టర్ తిలకించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో రైతన్నలకు అధిక లాభాలు

**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు చేకూరే లాభాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలకు ప్రభుత్వం 90శాతం రాయితీ, డ్రిప్‌కు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా ఓసి, బిసి రైతులకు 80 నుండి 90శాతం రాయితీతో పాటు ఆయిల్ ఫామ్ సాగుచేసిన రైతులకు 4సంవత్సరాల వరకు ఎకరాకు 4200 రూపాయలు మెయింటనెన్స్ ఇస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ జిల్లా అధికారి సురేష్, ఏడిహెచ్ కిషన్‌రావు, ఆమనగల్లు ఏడిఏ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ , తహసీల్దార్‌లతో పాటు వ్యాల్యూ కంపెనీ ఎండి రామకృష్ణ, మండల ఉద్యాన అధికారిణి సౌమ్య, ఏఓ శ్రీలత, హిమ్మకుమార్, రమేష్, ఏఈఓ అనూష, వివిధ గ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

మూసీ పరివాహక ప్రాంతాల

# పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

**మొదటిపేజీ తరువాయి...** గండిపేట్ మండలంలో 32 నిర్మాణాలు రాజేంద్రనగర్ మండలంలో 300 మూసీ నది పరివాహక ప్రాంతంలో నిర్మాణాలు గుర్తించామని మొత్తం 332 నిర్మాణాలను తొలగించవలసి ఉన్నాయని, వారికి మరొక చోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మొదటగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి, మూసీ పరివాహక ప్రాంతంలో ఉంటున్న వారికి శాశ్వత నిర్మాణాలు గల ఇళ్ళు డబ్బులు బెడ్ రూమ్ ఇళ్ళు ఇవ్వనున్నట్లు అధికారులు నచ్చేజెప్పాలని సూచించారు. ఈ టీములలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, సర్వే డిపార్ట్మెంట్ ఇతర సిబ్బంది 8 నుండి 10 మంది సభ్యులు బృందాలుగా వెళ్లి ఇంటి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు, ఇంటికి సంబంధించి పేపర్లు, కరెంట్ బిల్స్, అనుమతులు తదితర డాటాను సేకరించాలని సూచించారు. ఇప్పుడు ఉంటున్న ఇళ్ళకు వరద ముప్పు ఉంటుందని, ఎప్పటికైనా నివాసాలకు అనువుగా ఉండదని వారికి తెలియజేయాలని తెలిపారు. వీరికి ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ వారితోనే తీయించడం జరుగుతుందని, ఖాళీ చేయించు సమయంలో రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందనే విషయం వారికి తెలియ జేయాలని కలెక్టర్ వివరించారు. బృందాలు తమకు కేటాయించిన ప్రాంతంలోని ఉంటున్న వారిని పిలిచి వారికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నచ్చజెప్పాలని అన్నారు.మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసాలు ఏ మేరకు ఉన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి సరైన సహకారం కల్పించాలని పోలీస్ వారికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, మూసీ రివర్ డెవలప్మెంట్ అథారిటీ జాయింట్ ఎండి గౌతమి, రాజేంద్రనగర్ ఆర్డిఓ, డిసిపి శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, మూసీ రివర్ డెవలపర్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, రాజేంద్రనగర్ మున్సిపల్ కమిషనర్ రవికుమార్, నార్సింగ్ మున్సిపల్ అధికారులు, రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు, నాలుగు బృందాల డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు పెంచి కార్మిక చట్టాలను అమలు చేయాలి

## సెప్టెంబర్ 30న జరిగే చలో లేబర్ కమిషనరేట్‌ను జయప్రదం చేయండి : సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్




తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 25) : కార్మికులకు కనీస వేతనాలు పెంచి కార్మిక చట్టాలను అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ పేర్కొన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ సిఐటియు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2024 సెప్టెంబర్ నెలలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ నాన్ పర్మినెంట్ ఉద్యోగ కార్మికుల సమస్యలపై క్యాంపెయిన్ నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనాలు పెంచాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ యాజమాన్యాలు కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు సవరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలన్నారు . కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కార్డులను ఉపసంహరించుకోవాలన్నారు. 8 గంటల పని దినం అమలు చేసి అదనపు పనికి అదనపు వేతనం చట్టప్రకారం రెండింతలు ఇవ్వాలని అన్నారు. సెప్టెంబర్ 30న హైదరాబాదులోని లేబర్ కమిషనరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్, డి.జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి వై.స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. బుగ్గరాములు, సీహెచ్. ఎల్లేష్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి







ఊర్కొండ, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారి బాలబాలికలకు పోశక విలువలతో కూడిన పౌష్టికాహారం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఊర్కొండ మండలం జగబోయిన్‌పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన షూ పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్థానిక అంగన్‌వాడీ టీచర్ అనిమిగారి సంతోష ఆధ్వర్యంలో నిర్వహించిన పోశకాహార వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలు, బాలంతలు, చిన్నారులకు పోషకాహారంతో కూడిన ఆహారం అందించడంతోపాటు చిన్నారులకు ఆటా పాటలతో కూడిన విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాలు మహిళలు కిశోర బాలికలు చిన్నారులు తీసుకోవాలని ఆయన కోరారు. ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలలో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని మహిళలు, బాలింతలు వాటిని తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఊర్కొండ మండల సిఆర్‌పి రూపస్, నాయకులు శేఖరాచారి, బాలయ్య, దేవయ్య, అంగన్‌వాడీ ఆయా లక్ష్మమ్మ, కిషోరబాలికలు, బాలింతలు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## – సీజనల్ వ్యాధులను అరికట్టే విషయంపై కలెక్టర్ సమీక్ష



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25) : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శశాంక డాక్టర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో చేపట్టవలసిన చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీసన్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతుందంటున్న ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి కేసులు నమోదు అయిన వెంటనే ఆ కుటుంబాన్ని డాక్టర్లు పరిశీలించి వారికి వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రతిరోజు సందర్శించాలని సమయపాలన పాటించడం పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎక్కడైతే సీజనల్ వ్యాధులు నమోదైన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి అక్కడ వైద్య పరీక్షలు కూడా నిర్వహించాలని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల వద్దకు వైద్య సిబ్బంది వెళ్లి రక్త నమూనాలను సేకరించి వ్యాధులను నిర్ధారించి మందులను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రాకేష్, డాక్టర్ పాపారావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయలక్ష్మి, ఇతర డాక్టర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మేడిపల్లి శ్రీ వీరాంజనేయ దేవస్థానం ఈఓగా భాగ్యలక్ష్మి



మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 25 మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నూతన ఈఓగా భాగ్యలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా

## నూతన ఈఓకు ఆలయ పాలకసభ్యుల సన్మానం

దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాలకమండలి సభ్యులు అధికారికి స్వాగతం పలకి శాలువాతో సన్మానించారు. అనంతరం ఈఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన అనుభవం ఉందని శ్రీ వీరాంజనేయ దేవస్థానం అభివృద్ధికి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాలక సభ్యులతో కలసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఆసౌకర్యాలు కలగకుండ చర్యలు తీసుకుంటమని,ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఈఓ రమాదేవి రాజేంద్రనగర్ జైన్ మందిర్ కి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నారోజు జంగాచారి, లోడే పవన్ కుమార్ గౌడ్, ఎర్ర ఐలష్ యాదవ్, బర్ల నాగరాజు, కొల్తూరి కుమార్, ముదిగోండి మహేశ్వరి నర్సింహా ఆలయ అర్చకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

**మొదటిపేజీ తరువాయి...** మర్డర్ కేసుకు స్పీకర్ కు ఎం సంబంధం ఉందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మర్పల్లి ఎస్ఐ పై డాగులు వేయడం మానుకోవాలని చెప్పారు. రాజ్యాంగబద్దంగా ఎన్నుకోబడిన స్పీకర్ ను ఆన్ పార్లమెంటరీ బాషలో ఏవిధంగా మాట్లాడుతారని మండిపడ్డారు. ఆనంద్ కు రాజకీయ అనుభవం లేకనే పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజలు నమ్మకంతో ఓట్లు వేస్తే గడ్డం ప్రసాద్ స్పీకర్ అయ్యారని అన్నారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఆరాటపడుతున్నారని వివరించారు. ★మర్పల్లిలోని ప్రతి వెంచర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారుఃపట్లూర్ మాజీ ఎంపిటిసి భర్త సురేష్ ఈ సందర్భంగా పట్లూర్ మాజీ ఎంపిటిసి భర్త సురేష్ మాట్లాడుతూ.......మర్పల్లిలోని ప్రతి వెంచర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.అప్పటి మర్పల్లి ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ సహకారంతో తనపై కక్ష్యతో తనపై తన కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేదించారని తెలిపారు.కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టే సంస్కృతి మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌దేనని,స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు అలాంటి అలవాటు లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షుడు సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు కిషన్ నాయక్, సత్యనారాయణ, రత్నారెడ్డి, చందర్ నాయక్, ముత్తహర్ షరీఫ్,రామేశ్వర్, సర్ఫరాజ్ నజీర్, ఆనంద్, రాంచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## చీడ పురుగుల నివారణ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి
### - మండల వ్యవసాయ అధికారి ఎంఎ బాసిత్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 25) : కాండం తొలుచు పురుగు ఆశించకుండ రైతులు వ్యవసాయ అధ కారుల సలహాలు, సూ చనలు పాటించాలని మం డల వ్యవసాయ అధికారి ఎంఎ బాసిత్ తెలిపారు. కొర్రెముల, ప్రతాప్‌సింగారం, మాధారం, ఎదులాబాద్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి వరిపైర్లను పరిశీలించారు. వరి పైర్లకు కాండం తొలుచు పురుగు ఆశిస్తుండటాన్ని గమనించినట్లు తెలిపారు. ఈ తెగులు సోకితే ఆకులపైన పసుపు రంగు నీటిదారల మచ్చలు ఏర్పడి అంచుల వెంబడి ఎండిపోవడం కనిపిస్తుందన్నారు. ఇందుకుగాను నత్రజని వాడకం నిలిపివేయాలని రైతులకు సూచించారు. కాపర్ హైడ్రాక్సైడ్ 20 గ్రాములు ప్లస్ స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే పోటాష్ ఎరువును ఎకరాకు 15 నుంచి 20 కిలోలు చల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు జగదీష్, మంజుల, రైతులు రాజిరెడ్డి, లింగం, శ్రవణ్, బాలరాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు
### ★ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః బహిరంగ ప్రదేశాల్లో చేత్త వేస్తే కఠిన చర్యలు తీసుకంటావని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అప్పగించాలన్నారు. దుకాణ యజమానులు నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధానమిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు పిగ్లిపూర్ గ్రామస్తుల వినతి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-25) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లిపూర్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జాచేసి రియల్ ఎస్టేట్ పేరుతో కోట్లు గడిస్తున్న కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ తహశీల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 17/2లో 63.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 56 ఎకరాల సీలింగ్ పట్టా భూమితో కలిపి మొత్తం 119.10 ఎకరాల భూమిని టీఆర్ఎస్ హయాంలో కొంత మంది పెద్దల సహకారంతో యూనిక్వీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ శ్రీ సుభమ్ పేరుతో ధరణిలో రికార్డులు తారుమారు చేసి కబ్జాలకు పాల్పడుతూ సుమారు రూ.600 కోట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఫిర్యాదు పేర్కొన్నారు. అలాగే ప్లాట్లుగా మారిన సర్వే నెంబర్ 17/1లోని పట్టాభూమి ప్లాట్లకు యజమానులుగా మార్చి సర్వే నెంబర్ 17/2లో ని ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా కబ్జా చేశారని తెలిపారు. గతంలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అమోయ్ కుమార్ రాత్రికి రాత్రే ఎలాంటి పాత రికార్డులు పరిశీలించకుండా ధరణిలో ప్లాట్ల పేర్లు తొలగించి కొత్త భూ యజమానులుగా కొత్తవారి పై 119 ఎకరాల ప్రభుత్వ భూమిని నమోదు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా చూపించేందుకు రికార్డులు తారమామారు చేసిన ప్రతి ఒక్కరి పై చర్యలు తీసుకోవాలిన ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోట ప్రభాకర్ రెడ్డి, మురళి, నవీన్, షబ్బీర్ అలీ, జంగయ్య, మోహన్ రెడ్డి, శ్రీహరి, అనంద్, ఎండీ జాకీర్, లక్ష్మణ్, ఏఎస్ఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయంతో ఎంతో మేలు



**మొదటిపేజీ తరువాయి...** చిరుధాన్యాలను పండించడం ద్వారా లాభదాయకమైన ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తిని సాధించవచ్చని అన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో పండించే ఆహార ధాన్యాలు, కూరగాయల ద్వారా మానవ జీవన ప్రామాణిక స్థాయి మెరుగుపడుతుందని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పండించే పంటలకు స్టాల్స్ ఏర్పాటు చేసి అందరికీ ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను అందే విధంగా కృషి చేయాలని సూచించారు. వాసన్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు.అనంతరం దోర్నాల పల్లి ,బాస్పల్లి గ్రామాల్లో పాఠశాలల్లో మొక్కలు నాటారు. బాస్పల్లి గ్రామాల్లో పాఠశాలలో వంట గదిని పరిశీలించారు.అనంతరం కలెక్టర్ తో గ్రామస్తులు బ్యాంకులో సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని,బ్యాంకును సందర్శించి సమస్యను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్ బాబు, ఏఓ ప్రభాకర్ రావు, ఎంపీఓ సోమలింగం, నాయకులు యాదయ్య సాగర్,అనంతయ్య, వాసన్ సంస్థ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతిలో ఘనంగా ఫార్మసీ వారోత్సవాలు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్, 25): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరు రోజుల ఫార్మసీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్‌లోని పుడమి పాఠశాలలో సోషల్ అవేర్ నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహనను కల్పించారు. ఘట్‌కేసర్‌లో ఫార్మసి విద్యార్థులు అధ్యాపకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో వైద్య శిబిరం నిర్వహించి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టూషన్స్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.శ్రావణ్‌కుమార్, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ పెరుమాలు జానకి రాములు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శివకేశవరెడ్డి, హెచ్ఓడిలు డాక్టర్ కె.నాగశ్రీ, డాక్టర్ వి.ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 25) : గడ్డి అన్నారం వ్యవసాయ( పండ్లు )మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధు సూదన్ రెడ్డిని బుధవారం ఉద్యమకారులు కొంతం యాదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి వీరేశ్ కుమార్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

### కనిపించడం లేదని వస్తే
# కంటిలో గ్లైకోమ్ తొలగించారు




**మొదటిపేజీ తరువాయి...** అక్కడ కంటికి మరోసారి ఆపరేషన్ చేయించి రాములును ఇంటికి పంపించారు. ఎన్ని రోజులు గడిచిన నోప్పితగ్గక పోవడం, చూపు మొత్తం మందగించడంతో రాములు సరోజిని కంటి ఆసుపత్రితో పాటు, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకోగా కంటిలోని గ్లైకొమా, రెటినా రెండు కత్తిరించారని వైద్యులు అతనికి తెలిపారు. విషయం తెలుసుకున్న రాములు బందువులు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని తులసి ఆసుపత్రికి చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రస్తుతం రాములకు చికిత్స చేసిన ఆసుపత్రి వైద్యుడు సిద్దిఖి పరారిలో ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా తులసి కంటి దవాఖానలో కన్నును పొగొట్టుకున్న బాదితుడు కుటుంబంతో దవఖాన సిబ్బంది బెరానికి దిగినట్లు తెలస్తుంది. మొదటగా మా తప్పిదం లేదని బుకాయించిన వైద్య సిబ్బంది, బాదిత కుటుంబ సభ్యులు ఆందోళనుకు దిగడంతో మా తప్పిదం వల్లనే కంటి వైద్యం వికటించదని, అందుకు రూ. 4లక్షలు చెల్లిస్తామని బాదితుని కుటుంబ సభ్యుల కాళ్ళు పట్టుకున్నట్లు బాదితుడి తరపున వారు సమాచారం ఇచ్చారు.

**CHANGE OF NAME**

I, MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh, R/o. H.No. 1-15/F32, Kargil Colony, Kodangal, Vikarabad Dist., T.S. My Name is mentioned in Aadhar Card as MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh and Pan Card as MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh and Passport as MOHD HABEEB KADIR SHAIKH, S/o. Abdul Kadir Shaikh. All Names are belongs to me and one and same.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## – నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్, జీమ్స్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విరాజ్‌కుమార్




నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): వర్షాకాల నేపథ్యంలో ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్, జీమ్స్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విరాజ్‌కుమార్‌లు కోరారు. డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలకు కారణమయ్యే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వారు సూచించారు. శంషాబాద్ మండల పరిధిలోని జీమ్స్ మెడికల్ కళాశాల, ఆసుపత్రి వారి సహకారంలో నందిగామ మండలం చేగూర్‌లో పంచాయతి కార్యదర్శి వీణ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజేశ్వర్, జీమ్స్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విరాజ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హిసేవా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా పరిశుభ్రత, మొక్కలు నాటటం, స్వచ్ఛత ప్రార్ధన నిర్వహించి కాలుష్య కారకమైన 80కిలోల ప్లాస్టిక్‌ని సేకరించి, 30 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జీమ్స్ కళాశాలకు చెందిన 40మంది ఎన్ .ఎస్. ఎస్ వాలీంటీర్లు, గ్రామ బిల్ కలెక్టర్ భీమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, గ్రామపంచాయతి పారిశుధ్య కార్మికులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బీజేవైఎం జాతీయ నాయకులు సిద్ధార్ శుక్ల



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 25): భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేవైఎం జాతీయ నాయకులు సిద్ధార్ శుక్ల,రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు సెవెల్ల మహేందర్‌లు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని డబిల్‌గూడగ్రామంతో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యధిష్ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో ,మోసాలతో అధికారంలోకి వచ్చిందని ,ప్రజలకు ఇచ్చి ఆరు గ్యారెంటిలను అమలు చేయాలని అన్నారు. మండలంలో అత్యధిక సభ్యత్వం నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చ నాయకులు బాస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర ఎస్టీ మోర్చ అధికార ప్రతినిధి దేశ్య నాయక్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మంత్రి ముత్యం, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్, కాసాని శ్రీను, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆయిల్ల యాదయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు బాస్వా రఘు, గోవర్ధన్ రెడ్డి బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు, అలువల ఓం ప్రకాష్,అఖిల్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఏకుల ప్రకాష్ , విశ్వహిందూ పరిషత్ నాయకులు మండల రాజు, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు టి. భగత్ బూత్ అధ్యక్షులు బుత్తుల ఉపేందర్, ఎ. బాబు, ఎ.వెంకటేష్, జె పెంటయ్య,వెంకటేష్, ఎ.రాజేష్, ఎ.శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తప్పులను సరిచేసి ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించాలి

## – నల్లజెర్వు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): బూత్‌లెవెల్ అధికారుల నిర్లక్ష్యం, మండల అధికారుల పర్యవేక్షణ కొరవడి ఓటరు జాబితాల్లో అనేక తప్పులు సరిచేయబడలేదని మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్ తెలిపారు. ఇటీవల వెలువరించిన వార్డుల వారీ ముసాయిదా జాబితాల్లో మృతిచెందినవారి పేర్లు తొలగింపు జరుగకపోగా ఇతర గ్రామాల ఓటర్ల పేర్లు మరోగ్రామ జాబితాలో, అదేవిధంగా ఒకే కుటుంబంలోని కొందరి ఓటర్లను వేరే వార్డులో, మరికొందరివి ఇంకో వార్డులో చేర్చడం జరిగిందని పేర్కొన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులు సరిచేయాలని గత యేడాది నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలకు ముందే సంబంధిత అధికారులకు నివేదించినా ఎలాంటి చర్యలు చేపట్టకపోడంతో అవే తప్పులతో ఇటీవల వెలువరించిన ముసాయిదా ఓటరు జాబితాలు వెలువరించినట్లు నవీన్‌గౌడ్ వివరించారు. ఈ మేరకు గ్రామస్థాయిలో బూత్‌లెవెల్ అధికారులు క్షేత్రపర్యటనగావించి స్థానిక ఎన్నికలకు అవసరమైన ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించేలా చర్యలకు బుధవారం క ల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి,



మాడ్గుల ఇంచార్జ్ తహసీల్దార్‌లకు సిఫారస్ చేసి ఓటరు జాబితాల్లో సవరణలు చేపట్టాలని సూచించినట్లు నవీన్‌గౌడ్ వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి చేసిన సిఫారస్ ప్రతిని ఇబ్రహీంపట్నం రాజస్వమండలాధికారికి అందజేసినట్లు నవీన్‌గౌడ్ తెలిపారు. ఆర్డీఓను కలిసినవారిలో తనతో పాటు బ్రాహ్మణపల్లికి చెందిన శివరాజ్‌గౌడ్ తదితరులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం : మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): సినీ సంగీత చరిత్రలో సువర్ణ అధ్యయనాన్ని లిఖించుకున్న గాన గంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి గుర్తు చేశారు. బాల సుబ్రహ్మణ్యం 4 వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల కేంద్రంలో బాల మల్లేష్ యాదవ్ ఆద్వర్యంలో జడ్పీటీసీ,ఎస్సై సైదులు,తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... ఎస్పీ బాలు లేని లోటు సినీ సంగీత ప్రియులకు తీర నిది అన్నారు. గానంతో మైమరపింపజేసే ఆయన మధుర గాత్రం పాట రూపంలో చెవులకు వినపిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బావిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం స్వచ్ఛత హి సేవలో



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మేము సైతం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది ఆశ వర్కర్లు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ రామ కాలనీలో గల బస్తీ దవాఖాన సమీపంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్ కుమార్, మెప్మా టిఎంసి కల్పన, ఆర్పిలు రాధా, సుగుణ, సంధ్య, హెల్త్ డిపార్ట్మెంట్ భారతి, ఆశా వర్కర్లు, విజయ, అనిత, అంగన్వాడి టీచర్ సరస్వతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఏబీ బర్ధన్ జయంతి వేడుకలు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్–25) : సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి ఏబీ బర్ధన్ 100 జయంతి వేడుకలు సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి రావినారాయణ రెడ్డి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ఏబీ బర్ధన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీ బర్ధన్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాటం చేశారన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అలంభిస్తున్న అప్పటి కేంద్ర ప్రభుత్వాల పై అలుపెరుగని ఉద్యమాలు చేశారన్నారు. ఆయన చూపిన తెగువ ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఏబీ బర్ధన్ చూపించిన మార్గంలో పయణించి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి ప్రసాద్, పుల్లన్న, నారాయణ రెడ్డి, నారాయణ, నిరంజన్, ఆవుల యాదగిరి, మధు, నరేష్, లాలప్ప, చిన్న భాను, గణేష్, మహిళా నాయకురాలు వట్టి నవనీత, చందన, దేవమ్మ పాల్గొన్నారు.

# యాదయ్య ఆరోగ్యానికి దాతలు ముందుకు రావాలి

## –రూ.20వేలు అందజేసిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) : చేవెళ్ల బీజేపీ నాయకులు ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రావులపల్లి గ్రామానికి చెందిన యాదయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. డాక్టర్‌తో మాట్లాడి యాదయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని బీజేపీ నాయకులు కృష్ణగౌడ్, బొబ్బిలి కుమార్‌గౌడ్, డాక్టర్ విజయ్‌కుమార్, గోటురి శంకర్‌గౌడ్, పెద్దొళ్ల కృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్బంగా బీజేపీ మండల ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్ మాట్లాడుతూ.... యాదయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. మీరిచ్చే ఆర్థిక సాయం యాదయ్య చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దాతలు 9515087612, 9652733847లకు ఫోన్ పే గాని, గూగుల్ పే గాని చేసి యాదయ్య కుటుంబ సభ్యులకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సహాయం చేసిన నాయకులకు యాదయ్య కూతుళ్లు ధన్యవాదాలు తెలిపారు.

## విధి నిర్వహణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి.మల్లప్పకు అస్వస్థత...

★అడవీ నుంచి అంబులెన్స్ వరకు మల్లప్పను భుజాలపై మోసుకోచ్చిన సహా ఉద్యోగులు ★తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లప్ప



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25):విధి నిర్వహణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అస్వస్థతకు గురై ఛాతి నొప్పితో అడవిలోనే కుప్ప కూలిపోయిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూర్ ఫారెస్ట్ రేంజ్ మైల్వార్ అటవీ ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. ఉన్నతాధికారులు సహా ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా తాండూర్ ఫారెస్ట్ రేంజ్ బషీరాబాద్ మండలం మైల్వార్ అటవీ ప్రాంతంలో ఈ మధ్యకాలంలో చెట్లను నరికివేత చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం చెట్లను నరికి వేస్తున్నారని బీట్ ఆఫీసర్ పీ.మల్లప్ప కు సమాచారం రావడంతో మల్లప్ప తన ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాడు.దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో బీట్ ఆఫీసర్ మల్లప్ప తన సహా ఉద్యోగుల సిబ్బందితో కలిసి మైల్వార్ అటవీ వైపు ప్రాంతానికి బయలుదేరి వెళ్లాడు. అటవీ ప్రాంతంలో పరిశీలించే క్రమంలో మల్లప్ప కు ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలి కింద పడిపోయాడు. గమనించిన సహా ఉద్యోగులు ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సహా ఉద్యోగులు సిపిఆర్ చేసి అటవీ ప్రాంతం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర మల్లప్ప ను భుజాలపై మోసుకొని వచ్చి 108 అంబులెన్స్‌లో తరలించారు. ఆస్పత్రి సిబ్బంది మల్లప్పకు చికిత్స అందించటంతో మల్లప్ప కోలుకున్నాడు. దీంతో సహా ఉద్యోగులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు మల్లప్ప కొంత మనస్థాపంతో బాధపడుతున్నాడని ఉన్నతాధికారులు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డిటర్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 25): యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఇటీవల మృతి చెందిన వడ్ల మమత, అబ్దుల్ ఫహీమ్ కుటుంబాలకు బుధవారం ఆయన ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెంకటేశ్‌కు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరబ్ రమేశ్, జీ.రాము, వెంకటేశ్, కృష్ణంరాజు, భాస్కర్, రమేశ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 25): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరానికి రూ.7500, వరి ధాన్యం పంటకు రూ.500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, కౌలు రైతులకు రూ.15వేలు తదితర హామీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు.

## నూతన ఎంఈవోని సన్మానం చేసిన మండల వనరుల కేంద్రం సిబ్బంది



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః మండలం లోని గోకపస్లబాద్ జెడ్పి హెచ్ హై స్కూల్ హెచ్ఎంగా పని చేస్తున్న వెంకట్ స్వామి మండల విద్యాధికారిగా నియమితులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం రామకృష్ణ గౌడ్. నరేందర్ రెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యస్థితిపై అవగాహన

★ ఎంపీడీవో విశ్వప్రసాద్, సిడిపిఓ కాంతారావు, ఏసిడిపిఓ శ్రీలక్ష్మి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోంది. ఇందుకోసం ప్రతి సంవత్సరం పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగిస్తోంది. అందులో భాగంగా బుధవారం సిడిపిఓ కార్యాలయం ఆవరణలో పోషణ విలువలపై, అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ కాంతారావు, ఏ సి డి పి ఓ శ్రీలక్ష్మి, ఎంపీడీవో విశ్వప్రసాద్ మాట్లాడుతూగర్భి ణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థి తులపై అంగన్వాడి టీచర్లు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదుతోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొంటున్నారు బాలింతల, 0–6 సంవత్సరాల పిల్లలకు కావలసిన పోషణ విలువలను ప్రతి గ్రామం లో ప్రతి సెంటర్ పరిది లో వున్నా గర్భిని బాలింతలకు అదేవిదంగా 0–6 సంవత్సరాల పిల్లల యొక్క పోషణ స్తితి ని ప్రతి నెల మానిటరింగ్ చేయాలి , అదేవిదంగా మండల పరిదిలో వున్నా స్వంత భవనం వున్నా అంగన్వాడి సెంటర్‌కి ఫ్యాన్, ట్యూబ్ లైట్, మంజూరు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ప్రతి సెంటర్‌కి టాయిలెట్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్‌లో చదువుతున్న ప్రిస్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ కుట్టించడం పూర్తి అయిందని అంగన్వాడి పిల్లలందరికి యూనిఫార్మ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆనంద్, సెక్టర్ సూపర్వైజర్ నిర్మల, సుశీల, సునీత, మీనాక్షి, జ్యోతి, రాణి, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

★ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్



ధారూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ స్పీకర్ ప్రసాద్ కుమార్ పైన చేసిన వాక్యాలపైన మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మర్పల్లి మండలంలో జరిగిన సంఘటనలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులను సమకూర్చి స్పీకర్ గడ్డం ప్రసాద్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడం సబబు కాదని ఆయన హెచ్చరించారు. ఇలాంటి చర్యలు మునుముందు చేస్తే ఊరుకునేది లేదని ఖబర్దార్ మెతుకు ఆనంద్ అని అన్నారు. గతంలో సొంత పార్టీ సర్పంచు లను అవమాన పరిచావని గుర్తు చేశారు. తరిగోపులలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కూడా పెట్టించారని ఆయన అన్నారు. మునుముందు అలాంటి వ్యాఖ్యలు స్పీకర్ పై చేసే ఊరుకునేది లేదని నాలుక కోస్తామన్నారు. మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఆయన అన్నారు. మా నాయకుడు ప్రతి గ్రామానికి నిధులు ఇచ్చి అభివృద్ధి పరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్,లింగంపల్లి అశోక్ ముదిరాజ్,నాయకులు బుజ్జయ్య గౌడ్,రామ్ రెడ్డి, అమర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 1138కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టివేత : ఎస్ఐ అన్వేష్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః 1138 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం..చౌడాపూర్ మండల కేంద్రంలోని శశిధర్ కిరాణా దుకాణంలో కల్తీ అల్లం,వెల్లుల్లి పేస్ట్ అమ్ముతున్నారనీ నమ్మదగిన వ్యక్తి సమాచారం అందించగా ఎస్పీ నారాయణరెడ్డి, డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి కిరాణా షాప్ యజమాని నుంచి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు స్వాధీనం చేసుకొని విచారించగా అతను మహబూబ్ నగర్ లోని బాలకృష్ణ, వెంకటేశ్వర్లు ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. బాలకృష్ణ, వెంకటేశ్వర్లు లను అదుపులోకి తీసుకోని విచారించగ వారు కీసర మండలంలోని దామోదర్ రెడ్డి దగ్గర తీసుకోవడం జరిగింది అని తెలపగా అతనిని అదుపులోకి తీసుకోని విచారించి కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నా ముకుంద జింజర్ మరియు గార్లిక్ పేస్ట్ ఇండస్ట్రీ పైన దాడులు చేయగా సుమారు 200 కిలోల కుళ్ళిపోయిన నాసిరకం అల్లం,వెల్లుల్లి పేస్ట్ మరియు తయారీకి ఉపయోగించే సిట్రిక్ యాసిడ్, ఏసిటిక్ యాసిడ్ మరియు టెస్టింగ్ సాల్ట్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కుళ్ళిపోయినా, వివిధ కెమికల్స్ వేసి తయారు చేసిన మొత్తం 938 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 200 కేజీల కుళ్ళిపోయినా ఎల్లిపాయలు మొత్తం 1138 కేజిలు టాస్క్ ఫోర్స్ టీం అధికారులు స్వాధీనం చేసుకొని కుల్కచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులు శశిధర్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు మరియు దామోదర్ రెడ్డిలను రిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఎక్కడైనా కల్తీ,నకిలీ పదార్థాలు తయారు చేసిన, విక్రయించినా అట్టి వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలి : పోచారం మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25) : భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని డిఆర్‌సిసి సెంటర్ వద్ద బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ రాజశేఖర్ తన మాతృమూర్తి సరస్వతి పేరుతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు..మంచి వాతావరణం అని అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతతో పాటు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వాణి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్‌వైజర్ వినోద్, నర్సింగ్, సుభాష్, అక్షయ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

★నర్సప్పగూడలో లబ్ధిదారులకు మహాలక్ష్మి లబ్ధిదారులకుగ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పంపిణీలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మహిళాభ్యుదయానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిల్లో భాగంగా ఇప్పటికే మహిళలకుఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యంతో పాటు అర్హులైనవారందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్న ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో బుధవారం మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన వంటగ్యాస్ సిలిండర్ల ప్రొసిడింగుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు ముఖ్య అతిధిగా హాజరై పంచాయతి కార్యదర్శి, రేషన్ డీలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమార్థం గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ప్రగతికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జంగా నర్సింహులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకిరామ్, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్, మాజీ వార్డుసభ్యులు బాలరాజ్, నాయకులు సుధాకర్, గుండాల బాలరాజ్, శ్రీనివాస్, శ్రీశైలం, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీపీఎం స్వర్ణలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీపీఎం స్వర్ణలత అన్నారు. చేవెళ్ల మండల మహిళా సమాఖ్య భవనంలో ఈసీ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛత హిసేవా-2024 పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించి ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే రోగాలబారిన పడుతారని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్వేత, ఏపీఎం శోభారాణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత, డీఎంజీ, సీసీలు, ఆపరేటర్, అకౌంటెంట్, ఆయా గ్రామాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం : అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 25): రాగన్నగూడ గ్రామం బూత్ నెంబర్ 273 లో శ్రీశ్రీ పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి మెగా మెంబర్షిప్ డ్రైవ్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాగన్నగూడ గ్రామం బూతు నెంబర్ 273లో శ్రీ శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మెగా మెంబర్షిప్ డ్రైవ్ లో కార్పొరేషన్ అధ్యక్షుడు తో పాటు పలువురు నేతలతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చేయించారు.శ్రీ శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు ఆలోచనలను అంకితభావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా బిజెపి మెగా మెంబర్షిప్ డ్రైవ్ ద్వారా ప్రతి బూతులో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారని దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అనంతరం శ్రీరాములు దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి, స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఏనుగు రామిరెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి నిమ్మల రవికాంత్ గౌడ్, డైరెక్టర్ పుల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, అంజిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ తోటా ప్రతాప్ రెడ్డి, భారతీయ జనతా మోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, తిరుపతి, మహేందర్, భాస్కర్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# మండల ఇంచార్జి ఎమ్ఈఓ గాయత్రిదేవి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25) : మండల పరిధిలోని ముట్పూర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జిహెచ్ఎమ్ గాయత్రి బుదవారం కొందుర్గు మండల విద్యాధికారి ఇంచార్జిగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ... అందరికి అందుబాటులో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మండల పరిధిలోని ఉన్న వివిద పాఠశాలలో సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కారం చేస్తానని అన్నారు.

# ఆమనగల్లు నూతన ఎంఇఓగా పగిడిపాల పాండు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): ఆమనగల్లు మండల నూతన విద్యాధికారిగా పగిడిపాల పాండు బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, నోడల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఈయనను మండల విద్యాధికారిగా పదోన్నతి కల్పిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు వెలువరించినట్లు నూతన ఎంఇఓ తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు ఎంఇఓగా బాధ్యతలు నిర్వర్తించిన సర్ధార్‌నాయక్ నుండి పగిడిపాల పాండు బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించేలా పకడ్బందీ చర్యలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పనితీరును మెరుగుపర్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రజలందరికి సహకారంతో ముందుకు సాగుతామని వివరించారు.

# చలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): ఈ నెల 30 తేదిన చలో హైద్రాబాద్ లేబర్ కమీషనర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు భూపాల్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమనగల్లు, తలకొండపల్లి, మహేశ్వరం, కందుకూరు మండలాల కన్వీనర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూపాల్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దొంగ చాటుగా లేబర్ కోర్టులను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని, అన్నారు. ఎనిమిది గంటల పనిదినాలకు బదలు 12 గంటల పనిదినాల విధానాన్ని తీసువచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. కార్మికుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదని ఈ నెల 30 కమీషనర్ కార్యాలయం ముట్టడికి బారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, ఏర్పుల శేఖర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్ పై ప్రేమికుల ముద్దుల విన్యాసం

★నడిరోడ్డుపై రొమాన్స్ చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు

★కేసు నమోదు చేసిన బాలాపూర్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):రాను రాను ప్రేమికులు రోడ్డుపైనే బరితెగించి పోతున్నారు. కనీసం రోడ్డుపైన ప్రయాణికులు ఉన్నారు. జనాలు చూస్తున్నారనే ధ్యాస మరిచి హద్దులు మీరీ ప్రవర్తిస్తున్నారు. నగర శివారు ప్రాంతమైన పహాడీ షరీఫ్ రోడ్డు నుండి బాలాపూర్ వెళ్లే రహదారిలో ఓ ప్రేమికుల జంట బైక్ పై వెళ్తూ నడిరోడ్డుపైనే ముద్దులు పెట్టి కుంటున్నారు.పెళ్లి చేసుకొని పడకగదిలో అనుభవించే సుఖాలన్నీ బైక్ పై వెళుతూ రోడ్డుపైనే ప్రేమికులు ముద్దులు పెట్టుకుంటున్నారు. ఇది చూసిన సాటి ప్రయాణికులు వారిని తిట్టుకుంటూ,మీ తల్లిదండ్రులు ఇలానే మిమ్మల్ని పెంచారా అని నాన బూతులు తిడుతున్నారు. అయితే ఈ దృశ్యాలని రోడ్డుపైన వెళ్తున్న మరో ప్రయాణికుడు తన కెమెరాలో బంధించాడు. రోడ్డుపై ఎవరు లేరు అనుకున్నారో లేక చూస్తే మాకేంటి అని అనుకున్నారో... ఆ ప్రేమికులు తమ పని తాము కాని చేస్తే సరిపోతుందనుకున్నారు. బైక్ నడుపుతున్న వ్యక్తి ముందు భాగంలో ట్యాంకు పైన అమ్మాయి కూర్చొని అబ్బాయిని గట్టిగా కౌగిలించుకొని ముద్దులు పెడుతూ నడిరోడ్డుపై హంగామా సృష్టించారు. ఇది చూసిన ప్రయాణికులు ఇలాంటి వారి వల్లే సమాజం చెడిపోతుందని అంటున్నారు. అయితే బైక్ పై వెళుతున్న జంట ఎవరు,పెళ్లి చేసుకున్నారా, చేసుకోబోతున్నారా... ఇంతగా బరితెగించి రోడ్డుపైనే వికృత చేష్టలు చేయడం పట్ల వారి అంతర్యం ఏమిటనే విషయంపై బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):మహిళ అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లాకు చెందిన మాడపాటి నవీన్ రాజా కొన్ని సంవత్సరాల క్రితం తన జీవనోపాధి కోసం తుక్కుగూడకు వచ్చి మిర్చి బజ్జి సెంటర్ నడుపుతున్నాడు. ఒక నెల క్రితం అతని భార్య మాడపాటి గీతాంజలి (28) కతర్ దేశం నుండి వచ్చి తుక్కుగూడలో అతనితో ఉంటుంది. ఈ నెల 23న సుమారు 8 గంటలకు అతని భార్య ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో నవీన్ రాజా ఆమె గురించి చుట్టు పక్కల ఉన్న తన బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని మాడపాటి నవీన్ రాజా పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని జీహెచ్ఎంసీ కార్మికురాలు దుర్మరణం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-25) : ఆర్టీసీ బస్సు ఢీకొని జీహెచ్ఎంసీ కార్మికురాలు దుర్మరణం చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన బరిగల రావులమ్మ(67)జీహెచ్ఎంసీలో స్వీపర్‌గా పని చేస్తుంది. పని ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో మెట్ వద్ద హయత్‌నగర్‌కు చెందిన ఆర్టీసీ బస్సును ముందు నుంచి ఎక్కే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదవశాత్తు బస్సు ముందు టైర్ కింద పడి తీవ్రంగా గాయాపడింది. ఈ ప్రమాదంలో రాములమ్మ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# స్పీకర్ జోలికి వస్తే ఊరుకోం ఖబర్దార్

★ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారం వెంకటేశం



బంట్వారం, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25)ః శాసనభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై మంగళవారం మర్పల్లిలో జరిగిన సంఘటనపై అనాలోచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యాఖ్యలపై బంటారం మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యతంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను అడ్డుకునే విధంగా చేయడం సరైన చర్య కాదని అదేవిధంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అర్థరహితమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బంటారం మండలలో ఎలాంటి అభివృద్ధి కానీ రోడ్లు గాని వేయని ఆనంద్ ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. గతంలో ఆనంద్ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలోకి వచ్చినప్పుడు తుర్మామిడిలో కాంగ్రెస్ కార్యకర్తలపై బూటు కాలుతో తన్నించిన చరిత్ర ఆనంద్ ది అని అలాంటి వ్యక్తి అభివృద్ధి గురించి మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. ఖబర్దార్ ఆనంద్ ప్రసాద్ కుమార్ జోలికొస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. సొంత పార్టీ నాయకులే ఆనంద్ వ్యవహార శైలిని వ్యతిరేకించి వోడగొట్టారని అయినా సోయి లేకుండా మాట్లాడడం తగదని అన్నారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ చేపట్టాలని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిన ఆనంద్ చిల్లర మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, టిపిసిసి యూత్ సెక్రటరీ హరీశ్వర్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షుడు శాఖం నర్సింలు, నాయకులు యాదగిరి, సిద్ధి రాములు, శ్రీనివాస్, శ్రీకాంత్, ఎన్ నర్సింలు, ఇసాక్, ముజీబ్ పాషా, గిరి దాస్, రాములు, ఆశయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

★ పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి.చంద్రయ్య ★ అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ

పరిగి మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25)ః స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి. చంద్రయ్య అన్నారు. పూడూరు మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం సంతోషమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కరోనా కాలం నుండి నేటి వరకు జిల్లాలో కార్మికుల కోసం పనిచేస్తూ ప్రస్తుతం పేద విద్యార్థుల కోసం సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో



ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, మాజీ సర్పంచ్, పాఠశాల ఛైర్మెన్, నాయకులు రమేష్5, రఘు కీక్య, రవి, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

★ డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి ★ బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్

★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుస్మసముద్రం, చెరువుముందలి తండాలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ఎవరు కూడా అపోహలు నమ్మొద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి జీవామృతం, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, జిల్లా నాయకులు రవీందర్ నాయక్, గ్రామ అధ్యక్షులు కేశవులు, సతీష్, నాయకులు వడ్డే రాములు, బాబు, యాదయ్య, రామచంద్రయ్య, గోవింద్, కృష్ణయ్య, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పివి గీతా లక్ష్మీ పట్నాయక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.జీవితంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని తల్లిదండ్రులు,అధ్యాపకుల మార్గదర్శకత్వంలో నడుచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అంతేకాకుండా 2021వ సంవత్సరంలో కళాశాల ప్రారంభించడం జరిగిందని గత మూడు సంవత్సరాల నుంచి ఈ కళాశాల కొనసాగుతోందన్నారు.సంస్కృతి సాంప్రదాయాలు, విలువల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థుల సర్వతో ముఖఅభివృద్ధికి కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం కృషి చేస్తామని తెలుపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, పి.రవీందర్,రాధిక, మల్లయ్య,ఇతర అధ్యాపక అధ్యాపకేతరబృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# స్పీకర్ జోలికి వస్తే ఊరుకోము..

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25)ః మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మర్పల్లిలో జరిగిన విషయం ఒకటి ఉంటే చేసిన విధివిధానాలు ఒకటిగా మార్చడం సిగ్గుచేటు అన్నారు అలాంటి ధోరణి మానుకోవాలని సూచించారు గుర్తుతెలియని ఒక వ్యక్తి శవం మిస్సింగ్ కేసులో చట్టరీత్య పోలీసులు విచారణ చేస్తే దీనికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏమిటని అన్నారు రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్నటువంటి స్పీకర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తే కోరుకునేది లేదని హెచ్చరించారు. మళ్లీ ఒకసారి స్పీకర్ ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని అన్నారు. మర్పల్లిలో జరిగిన సంఘటనకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ధోరణి మార్చుకోవాలన్నారు. అక్కడ జరిగింది ఒకటి ఉంటే ఇక్కడ ఏమి దొరక తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారిపై ఈ స్థాయిలో విమర్శించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, జిల్లా డిసిసి కార్యదర్శిమణెయ్య యాదవ్, ఎజాజ్ పటేల్, నాయకులు సురేందర్, సుభాష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సుభాష్ గౌడ్, మహంతు స్వామి, మహేందర్ చారి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో పోషణ మాస కార్యక్రమం



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి దేవి కిషన్ నాయక్ అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లు అనసూయ, పద్మ, లత ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిశోర బాలికలు రేపటి కాబోయే తల్లులు కావున సరైయిన పౌష్టికాహారం తీసుకోవాలని, సమతుల్యత కలిగిన ఆహారం తీసుకోవాలని,తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాల గురించి తెలియజేశారు.అన్ని రకాల ఆకుకూరలలో దొరికే పోషకాల గురించి వివరించి చెప్పారు . రక్తహీనత లేకుండా సరియైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.ఐరన్ లభించే ఆహార పదార్థాల గురించి తెలియ జేశారు.విటమిన్లు లభించే ఆహార పదార్థాల గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ రవి గౌడ్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః ఈ నేల 28నా కొడంగల్ కోర్ట్‌లో న్యాయశాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గంగా భావించి కక్షదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైన వారు రాజీ కావాలని ఉన్నవారు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. పోలీసులు న్యాయవాదుల సైతం కక్షదారులకు లోక్ అదాలత్ పై అవగాహన కల్పించి లోక్ అదాలత్‌కు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

# సినీ హీరో మోహన్ బాబు ఇంట్లో చోరీ





జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):సినిమా హీరో మంచు మోహన్ బాబు ఇంట్లో చోరీ జరిగింది. మోహన్ బాబు ఇంట్లో పనిచేస్తున్న పనిమనిషే 10లక్షలతో ఉడయించాడు. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో సినిమా హీరో మంచు మోహన్ బాబు మంచు టౌన్షిప్ ఇల్లు ఉంది. అందులో మోహన్ బాబు దంపతులు 12 ఏళ్లుగా ఉంటున్నారు. అదే ఇంట్లో గత కొన్నేళ్లుగా అనంతపురం కదిరికి చెందిన గణేష్

▶▶ 10 లక్షలతో ఉడాయించిన పనిమనిషి

▶▶ దర్యాప్తు చేస్తున్న పహాడి షరీఫ్ పోలీసులు

నాయక్ ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్నాడు. అయితే ఈనెల 22 సోమవారం నాడు తిరుపతిలో మోహన్ బాబుకు సంబంధించిన 10 లక్షల రూపాయలను తన సెక్రటరీ కిరణ్ తేజ్ జల్ పల్లిలో గల మంచు టౌన్ షిప్ ఇంటికి తీసుకువచ్చాడు. అనంతరం రాత్రి కిరణ్ తేజ్ 10 లక్షలు ఒక బ్యాగులో పెట్టి పడుకోవడానికి వెళ్ళాడు. అప్పటికే అక్కడ ఉన్న గణేష్ నాయక్ 10 లక్షలతో అక్కడనుండి పరారయ్యాడు. కాసేపటి నిద్రలో నుంచి లేచిన కిరణ్ తేజ్ కు 10 లక్షలతో పాటు ఇంట్లో పని చేస్తున్న గణేష్ కనిపించలేదు. దీంతో కిరణ్ తేజ్ తన యజమాని మోహన్ బాబుకు విషయం తెలియజేశాడు. మోహన్ బాబు సలహా మేరకు కిరణ్ తేజ్ సోమవారం రాత్రి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే డబ్బులు దొంగలించిన గణేష్ కు మోహన్ బాబు ఫోన్ చేయగా డబ్బులు తీసుకొని వస్తానని చెబుతున్నాడని,సరైన సమాధానం ఇవ్వడం లేదని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నైపుణ్యా అభివృద్ధికి డ్యూటీమీట్‌ల నిర్వహణ...

★పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు, జోనల్ స్థాయికి ఎంపిక ★జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25)ఃనైపుణ్య అభివృద్ధికి డ్యూటీమీట్‌ల నిర్వహణ దోహదపడుతుందని,పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు, జోనల్ స్థాయికి ఎంపిక చేస్తామని జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి ఆద్వర్యంలో జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీమీట్ ను ఏర్పాటు చేశారు.ఈ డ్యూటీ మీట్ నందు ముఖ్యంగా నేర పరిశోధన, నేర స్థల పరిశోధన, విఐపి మూమెంట్, యాంటీ సబటిజ్ చెక్, డాగ్ స్క్వాడ్ యొక్క పనితనం, ఫింగర్ ప్రింట్ పై పరిశోధన, బాంబు డిస్పోజల్ టీం యొక్క విధులు, కంప్యూటర్ పై నైపుణ్యం, నేరా స్థలం నందు ఫోటోగ్రఫీ, అవాంఛనీయ సంఘటనలో సంభవించినప్పుడు వీడియోగ్రఫీ చేయు విధానం లాంటి అంశాలలో రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలు నిర్వహించారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పంపించడం జరుగుతుందని అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి తెలిపారు.కొన్ని అంశాలు ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి వారికి, మరికొన్ని అంశాలు ఏఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితనాన్ని మెరుగుపరిచేందుకు, పెంపొందించేందుకు జిల్లా స్థాయి, జోనల్ స్థాయి ,రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లను నిర్వహించడం జరుగుతుందని, ఇలాంటి డ్యూటీమీట్ లలో పాల్గొన్నప్పుడు తమకు ఉన్న నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ప్రస్తుత



సమాజంలో నేరగాళ్లు ఉపయోగిస్తున్న నూతన పద్ధతులను తెలుసుకోవచ్చని, నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని, ట్రైనింగ్ నందు వాస్తవానికి ఉన్న భేదాలను గమనించవచ్చని, నేరం జరుగు పద్ధతులను పరిశోధించే పద్ధతులను వివరంగా అర్థం చేసుకొని తమ విధులను ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఉన్నతాధికారులు మరియు అనుభవం ఉన్న అధికారుల ద్వారా నివృత్తి అవుతాయని తెలిపారు. కొన్ని మౌకిక పరీక్షలకు డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య,ఏఆర్ డిఎస్‌పి వీరేష్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు,డాక్టర్ నిఖిల్ ,జిల్లాలోని ఇన్స్పెక్టర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు,ఎస్ఐ ,ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్ అభివృద్ధే మా లక్ష్యం...

మున్సిపల్‌లోని పలు కాలనీలలో అభివృద్ధి పనులు ప్రారంభం..





మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 25)ః మణికొండ మున్సిపల్ అభివృద్ధే తమ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బుదవారం మణికొండ మున్సిపల్‌లోని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఆద్వర్యంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, తదితర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సంరద్భంగా మణికొండలోని 7వ వార్డు వైఎస్‌ఆర్ కాలనీలో 12లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంబోత్సవం, 17వ వార్డు గోల్డెన్ టెంపుల్ వద్ద నుండి వాటర్ ఫిలింగ్ స్టేషన్ వరకు 50లక్షల రూపాయలతో బిటి రోడ్ శంకుస్థాపన, 16వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలోన 34లక్షలతో నిర్మించిన కమ్యూనిటి హాల్ 1వ ఫ్లోర్ ప్రారంబోత్సవం, ఎంప్లాయిస్ కాలనీ కమ్యూనటి మాల్ యందు 42లక్షల వ్యయంతో కొనుగొలు చేసిన బకెట్ మౌంటెడ్ క్రెయిన్ ప్రారంభోత్సవం, 15వ వార్డు హనుమాన్ నగర్ లో 48లక్షల అంనా వ్యయంతో సుహా అపార్ట్‌మెంట్ నుండి శ్రీ సాయి రెసిడెన్సి వరకు సిసి రోడ్డు మరియు ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపన, మణికొండ మున్సిపల్ పరిధిలోని 100లక్షల అంచనా వ్యయంతో వట్టి నాగులపల్లి డంపింగ్ యార్డు నందు ఏర్పాటు చేసే కంపోస్టు షెడ్ మరియు వివి అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్‌లోని ప్రజలందరు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని అన్నారు. దొమల నివారణకు తమ వంతు కృషిగా నీరు నిల్వ ఉండాకుండా చూడాలని అన్నారు. అధికారులు అభివృద్ధి పనులలో అలసత్వం చూపించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కొరారు. ఈ కార్య క్రమంలో మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, వైస్ చైర్మన్ నరేం దర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు బషీర్, రామక్రిష్ణారెడ్డి, బుద్దొలు శ్రీరాములు, మున్సిపల్ డిఈ, ఈఈ, మేనేజర్‌లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చదువుల తల్లి నందిని భేష్...

**హైదరాబాద్ విశ్వవిద్యాలయంకు (HCU) ఎంపికైన విద్యార్థిని మాధపురం నందిని**



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన మాధపురం ఆంజనేయులు, యాదమ్మ దంపతుల కుమార్తె నందిని. దేశంలోనే పేరుగాంచిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (HCU)లో దేశవ్యాప్తంగా నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ ఎలిజబులిటీ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై ఇంటిగ్రేటెడ్ డిగ్రీ మరియు పీజీ విద్యను అభ్యసించేందుకు అర్హత సాధించడం జరిగింది. మాధపురం నందిని ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో మరియు ఇంటర్మీడియట్ విద్యను కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసింది. నందిని ఎంతో పట్టుదలతో చదివి సీటు సంపాదించడం వలన తోటి విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు గ్రామస్తులు ఎంతో గర్వకారణమని పలువురు అభినందించి చదువుల తల్లి నందిని భేష్ అంటున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు ...

★ప్రమాదం నుండి బయటపడ్డ యువకుడు



కోటపల్లి, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుంటే భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్న.. అదేమీ పట్టిం చుకో కుండా కొంతమంది వాగుల్లో, వాడుకల్లోకి వెళ్లి ప్రమాదాలకు గురి అవుతున్న సంఘటనలు అక్కడక్కడ బయటపడుతున్నాయి. అందులో భాగంగానే బుధవారం కోటపల్లి మండల కేంద్రంలోని వాగు (కత్వ ) మూడు రోజుల కురుస్తున్న వర్షానికి నిండుకుండల ఉంది. ఓ యువకుడు బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా ఉదృతమైన వేగంతో వర్షపు నీరు (వాగు) రావడంతో ఏం చేయాలో తెలియని యువకుడు కట్టపై ఉన్న చెట్టు కొమ్మలను పట్టుకుని.. కేకలు వేశాడు. అబ్బాయి కేకలను గమనించిన సదరు వ్యక్తులు అప్రమత్తమై చెట్టు పైకి ఎక్కి తాడు సహాయంతో యువకుడిని బయటికి లాగారు. ఒకవేళ కట్టపై చెట్టు కొమ్మలు యువకుడికి దొరకనిచో అబ్బాయికి పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. వాగుల వద్ద కాలువల వద్ద అప్రమత్తంగా ఉండాలన్న అధికారుల సూచనలను పట్టించుకోకుండా పోవడం మూర్ఖత్వం అని కొంతమంది సూచిస్తున్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 25): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కొడంగల్ పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి స్వగృహంలో బుధవారం రంగు, రంగుల పూలను త్రీ కోణాకారంలో పేర్చి మహిళలు, చిన్నారులు బతుకమ్మల చుట్టు తిరుగుతూ పాటలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను కొడంగల్ పట్టణ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు





కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫారం ప్లాంటేషన్ కార్యక్రమం నిడుదవెళ్ళి గ్రామంలోరైతు పొలంలో నిర్వహించడం జరిగిందని ఎం పి డి ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి, మండల ఉద్యానవన అధికారి శ్రీమతి బిందు మరియు మండల పంచాయతీ అధికారి ,మరియు స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ నిడుదవెల్లి కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఈరోజు షాద్ నగర్ యోజకవర్గం లో 300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అలాగే ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేసుకోవడానికి ముందుకు వచ్చే రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ.. ఈ ప్లాంటేషన్ కొరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద ఫిట్టింగ్ మరియు ప్లాంటేషన్ మరియు మెయింటెనెన్స్ ఇవ్వబడునని తెలిపారు. ఇట్టి కార్యక్రమం జంగారెడ్డి ఆదర్శ రైతు పొలంలో నిడుదవెల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది అని తెలిపారు అలాగే...

కేశంపేట్ టౌన్ లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం :

స్థానిక శంషాబాద్ మండలంలో గల జిమ్స్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఎన్ ఎస్ ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో కేశంపేట గ్రామం లో కేశంపేట ప్రత్యేక అధికారి మండల ఎంపీడీఓ రవి చంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన, సెక్రటరీ విద్యావతి వారి సహకారంతో.. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎంపీవో కిష్టయ్య ప్రరంభించగా..ఈ కార్యక్రమంలో జిమ్స్ ప్రొఫెసర్ డా.. పూనమ్ సుతార్ మరియు ఎన్ ఎస్ ఎస్ సమన్వయ అధికారి డా.. విరాజ్ కుమార్ పర్యవేక్షణలో.. స్వచ్ఛత అవగాహనా ర్యాలీ, పరిశుభ్రత, మొక్కలు నాటటం, స్వచ్ఛత ప్రార్థన నిర్వహించారు. మరియు పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఫ్రీ గా మందులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో





100 కిలోల ప్లాస్టిక్ ని సేకరించి, 20 మొక్కలను నాటటం జరిగింది , ఈ కార్యక్రమంలో జిమ్స్ కళాశాల 40 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, గ్రామ కారోబార్ రవి, గ్రామ పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొనటం ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అధికారి కిష్టయ్య తెలిపారు.

## ఓటు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో సాయిరాం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) ః ఇంటింటి ఓటు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో సాయిరాం అన్నారు. మండల పరిధిలోని కమ్మెట గ్రామంలో తహసీల్దార్ కృష్ణయ్యతో కలిసి ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ....ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళికబద్ధంగా పూర్తి చేసి పారదర్శకంగా ఓటర్ జాబితాను రూపొందించాలని తెలిపారు. 2025 జనవరి 1నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం ప్రక్రియా, యాప్,రిజిస్ట్రార్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఆధార్‌కార్డు, ఫోటో సహా ప్రతి ఒక్కరి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. నమోదులో తప్పుఒప్పులు లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### –కొడుకు జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కౌకుంట్ల మాజీ ఉపస్పంచ్ ఇనాయత్ అన్నారు. తన కుమారుడు అబ్దుల్ అర్హాన్ జన్మదినం సందర్భంగా కౌకుంట్ల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 60మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, జామెంట్రీ బాక్స్ సామాగ్రి, ఉర్దు మీడియాంలో చదువుతున్న పది మంది విద్యార్థులకు పలకలు, బలపాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 40మంది పిల్లలకు పలకాలు బలపాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించాలని, దాతలు అందించిన సామాగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతులుగా ఎదిగేందుకు వీలుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వంతో పాటు దాతల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజు, గౌస్, మహేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, సత్యనారాయణ, రత్నం, రాజు, రవి, మల్లేష్‌గౌడ్, మహ్మద్ ఇమ్రాన్, అంగన్‌వాడీ అయలు కవిత, తాహేరబేగం తదితరులు ఉన్నారు.

## మంథన్ పాఠశాల విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు

హైదరాబాద్, మేజర్ న్యూస్: మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేశారు. ఐఎస్పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా 9వ తరగతి ఐజీసీఎస్ఈలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పేపర్ రీసైక్లింగ్, సస్టైనబిలిటీపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న కాగితపు వ్యర్థాలను తగ్గించడంలో భాగంగా రీసైకిల్ ద్వారా వస్తువులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గౌలిదొడ్డిలో ఉన్న కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం విరాళాల డ్రైవ్, వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు కాగితపు వ్యర్థాలు సేకరించి.. వాటిని ముక్కలు చేసి గుజ్జుగా మార్చారు. ఆ గుజ్జు తర్వాత కాగితంగా రూపాంతరం చెందింది. ఈ కాగితం బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేయడానికి మూల పదార్థంగా పని చేసింది. ఈ బొమ్మలను కేశవ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ వర్క్‌షాప్లో పేపర్ రీసైక్లింగ్ కళను పిల్లలకు నేర్పించారు. 'పేపర్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం బాగుంది. చిన్న చిన్న విరాళాలు కూడా పర్యావరణానికి ఎలా ఉపయోగపడతాయో? తెలుసుకున్నాం. రీసైకిల్ చేసిన మెటీరియల్‌తో బొమ్మలు తయారు చేయడం, అంగన్‌వాడీ పిల్లలు వాటిని అందుకోవడం చూసిన ఆనందం మాటల్లో చెప్పలేను. ఇది మరింత బాధ్యతగా, స్పృహతో ఉండాలని మాకు నేర్పింది' అని ఈ ప్రాజెక్టులో పాల్గొన్న ఒక విద్యార్థి తెలిపారు.

## గృహ రుణాలపై దృష్టి సారించాం

### - పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా

హైదరాబాద్, మేజర్ న్యూస్ : గృహ రుణాలపై గట్టిగా దృష్టి పెట్టామని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఈ రుణాల పంపిణీలో యాభై శాతం వాటా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గృహ రుణాలు, ఇతర సురక్షిత రుణ ఉత్పత్తులను స్కేలింగ్ చేయడంపై దృష్టి సారించామన్నారు. గృహ రుణాలు, ఆస్తిపై రుణం గత ఆర్థిక సంవత్సరం వరకు పైసాబజార్ ద్వారా 13 నుంచి 15 శాతం అందించామని తెలిపారు. పైసాబజార్ అంతర్గత అంచనాల ప్రకారం.. గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు భారీ మార్కెట్‌ను కలిగి ఉన్నాయన్నారు. వార్షిక ప్రాతిపదికన దాదాపు రూ.14 లక్షల కోట్లు పంపిణీ చేయబడతున్నాయని తెలిపారు. భారతదేశం వినియోగదారుల క్రెడిట్ మార్కెట్ దీర్ఘకాలిక వృద్ధికి అనుకూలంగా ఉన్నాయన్నారు. అసురక్షిత క్రెడిట్ మా వృద్ధికి వెన్నెముకగా కొనసాగుతుందన్నారు. సురక్షిత రుణాలను, ముఖ్యంగా గృహ రుణాలను మరింత లోతుగా స్కేల్ చేయడానికి ఉన్న పెద్ద అవకాశంగా గుర్తించామని తెలిపారు. గృహ రుణాలు ఒక కేటగిరీగా ఎక్కువగా ఆఫ్‌లైన్‌లో నడిచేవి కాబట్టి మా దృష్టి ఎక్కువగా పంపిణీ సామర్థ్యాలను పెంపొందించడంపైనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెక్యూర్డ్ లోన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సాహిల్ అరోరా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వినియోగదారుల కోసం ఎండ్–టు–ఎండ్ సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వినియోగదారులు ఉన్న చోట మా ఉనికిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మా వృద్ధి వ్యూహంలో కీలకమైన భాగం బ్యాంకులు, హెచ్ఎఫ్సీలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అన్నారు. హోమ్ లోన్, ప్రాపర్టీపై లోన్ ఎక్కువగా ఆఫ్‌లైన్ వ్యాపారాలుగా కొనసాగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో ఈ ప్రక్రియలోని కొన్ని భాగాలను డిజిటలైజ్ చేయడానికి భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు.

## దేశంలోనే మొదటి ఇంటిలిజెంట్ సి వి డబ్ల్యూ ఎం జి విండ్వర్ కారు ఆవిష్కరణ

### -తెలంగాణలోని ఆటోమొబైల్ ఔత్సాహికులు కోసం ప్రారంభించిన ఏ ఎస్ డబ్ల్యూ ఎం డి మోటార్ ఇండియా -అద్భుతమైన ఇండస్ట్రీ సెగ్మెంట్ పెస్ట్ ఫీచర్లు - మొదటి యజమానికి జీవితకాల బ్యాటరీ వారండి - ఒక్క చార్జీపై 340 కిమీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఐ ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వినియోగదారుల కోసల రూ. 13,49,800 (ఎక్స్ షోరూమ్ )తో ప్రారంభమయ్యే ఎం జి విండ్సరను విడుదల చేసింది. ఎల్బీనగర్ లోని పి పి ఎస్ మోబార్ పోరూమ్ వేదికగా బుధవారం ఈ మోడలను ఆవిష్కరించింది. భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ సి బి వి సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసి వినియోగదారులకు విలాసమంతమైన బిజినెస్ క్లాస అనుభవా అందిస్తుంది. ఎం జి మోటార్ పి పి5 మోటార్స్ అధికారుల సమకంలో జాతీయ దక్షిణాసియా టిబుల్ తన్నిప్ ఛాంపియన్ సైనా జైస్వాటి ఈ సరికొత్త వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యూచరిస్టికి ఏరోడైనమికి డిజైన్, విశాలమైన లగ్జర్ ఇంటీరియర్స్. అధునాతన భద్రత వ్యవస్థ, స్మార్ట్ కనెక్టివిటీ, సౌకర్యవంతమైన డ్రైవింగ్ తదితర హైటికి పీచర్లతో ఈ జి యు వి మాడల్ రూపొందించడబడిందన్నారు.అంతేకాకుండా అదనంగా మొదటి యజమానికి బ్యాటరీపై జీవితకాల వారంటీ, మూడు సంవత్సరాల తర్వాత 60% ట్రైబ్యాక్ హామ్ కంపెనీ సౌలభ్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జే ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బజార్ మాట్లాడుతూ. ఎం జి విండ్సర్ ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, అనువైన ధరలతో వినియోగదారులను ఈవీ (ఎలక్ట్రికి నావానాలు) జీవనశైలికి అప్గ్రేడ్ అవ్వడానికి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించడానికి మరింత సమర్థవంతమైన కస్టమర్లకు మద్దతునిస్తుందని పర్యావరణహితమైన దేవిష్యత్తుకు అద్భుతమైన మార్గాన్ని బాటలు వేస్తుందన్నారు.అనంతరం పి పి ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వ మాట్లాడుతూ.., "సిడాన్ సౌలభ్యం, ఎస్ యు వి విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసిన దేశంలోని మొదటి ఇంటెలిజెంట్ సి యు వి ఎం జి విండ్సర్ కారునును విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు.

# గ్రామపంచాయతిల పెండింగ్ బిల్లులపై స్పందించండి

★పారిశుధ్య కార్మికులను, తాజా మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్‌కు సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు, జేఏసి అధ్యక్షుడి వినతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 2019 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు గ్రామ ప్రథమ పౌరులుగా కొనసాగుతూ అప్పటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు,ఆదేశాల మేరకు సొంత నిధులు వెచ్చించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. తమ పదవీకాలంలో ప్రైవేటు వడ్డీలకు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తిచేసిన తమకు పదవీకాలం ముగిసి ఏడు నెలలు కావస్తున్నా ప్రభుత్వం నేటికి పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామపంచాయతిల పెండింగ్ బిల్లులపై స్పందించాలని కోరుతూ బుధవారం సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్‌కమిటి అధ్యక్షుడు సర్వీ యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ఎంపి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందని లక్ష్మినర్సింహ్మారెడ్డి తె లిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈటెలను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం నేతలు కలిసి వినతి పత్రం అందజేసి తమ సమస్యలపై స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేసేలా చూడాలని కోరినట్లు చెప్పారు. ఈసందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ తమ పదవీకాలంలో ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులకు సకాలంలో నిధులు విడుదల కాకున్నాగాన గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన వెల్లడించారు.జి.పిలలో పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది పడుతున్న బాధలు , గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుధ్య నిర్వహణ వ్యవస్థను చూసి వేదనకు గురవుతున్నట్లు ఈటెలకు వివరించడం జరిగిందని తెలిపారు.అంతేగాకుండ కొన్నిగ్రామాలలో సర్పంచ్‌లు సొంత నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు అందక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. తమ సమస్యను ఇప్పటికే గవర్నర్‌కు వివరించినట్లు సంఘం నేతలు ఈటెలకు తెలుపడం జరిగిందని లక్ష్మినర్సింహ్మారెడ్డి చెప్పారు. గ్రామపంచాయతిలు, సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను అదేవిధంగా పంచాయతి పారిశుధ్య కార్మికుల వేతనాలు మొత్తం వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను సర్పంచ్‌ల ఫోరమ్, జేఏసి నేతలు కోరినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన ఈటెల సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల సమస్యకు మద్ధతిస్తామని హామి ఇచ్చినట్లు ఎల్.ఎన్‌రెడ్డి వివరించారు. ఈటెలను కలిసినవారిలో సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ముధోల్ రాజేందర్, మాట్ల మధు,తోటకురి బీరప్ప,పంబ కరుణాకర్,సముద్రాల రమేష్ తదితరులున్నట్లు ఆయన వెల్లడించారు.

## రాష్ట్రంలో నేదునూరు మోడల్ స్కూల్ ఆదర్శంగా నిలవాలి

★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25): విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యతో ఉత్తమ పలితాలు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ మెడల్ స్కూల్‌గా నిలవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండంలోని నేదునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా బదిలీ వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విష్ణుప్రియను బుధవారం నాయకులు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్ కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మండల కో ఆర్డీనేటర్ ఎండి.అప్జల్‌బేగ్, చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కళ్యాణ్ కార్ రూప్‌చందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, అంక గళ్ల దర్శన్, గడిగె రాములు గౌడ్, డి.రాములు,ఎండి.అజరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

★ఉద్యానశాఖ ఏడీహెచ్ కిషన్‌రావు



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25): నీటి వసతులు ఉన్న వ్యవసాయ క్షేత్రాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన శాఖ ఏడిహెచ్ కిషన్ రావు అన్నారు. బుధవారం మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ లో బూచిరెడ్డి సుధాకర్‌రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత, మండల ఉద్యాన శాఖ అధికారి సౌమ్య, ఏపీవో రవిందర్‌రెడ్డి, రాఘువేందర్, ఆయిల్ పామ్ పీల్డ్ ఆఫీసర్ మల్లేష్ , రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

29వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 25): బడంగ్పేట్ 29 వ డివిజన్ అంగన్వాడి పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా రాజాబాబు డి జి,డి ఆర్ డి ఓ వేణుగోపాల్, డైరెక్టర్ పి.ఎం.డి.ఆర్.డి.ఓ వారి ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ ఆఫీసర్స్ అంగన్వాడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 29వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పెద్ద బావి శోభా ఆనంద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల పిల్లలందరికీ స్వచ్ఛత కీట్లు 150 వరకు డిఆర్డిఓ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పెద్దబావి శోభా, పి ఆనంద రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయ గౌడ్, ఏ ఓ పి ఆర్ ఓ డి ఆర్ డి ఓ ఎం బాలసుబ్రహ్మణ్యం, నరేందర్ రెడ్డి,సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్, రఘుపతి ,మహిళలు మన్నెమ్మ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా హెచ్.నర్సింహ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): కందుకూరు మండల విద్యాధికారిగా లేమూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. నర్సింహ నియమితులయ్యారు. మంగళవారం విద్యాశాఖ కార్యదర్శి ఇచ్చిన ప్రొసిడింగ్ 2160 ద్వారా రాష్ట్రంలోని అన్ని మండలాలకు విద్యాధికారులను నియమించారు. బుధవారం నర్సింహ ఎంఈవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా టీఎస్ యుటీఎఫ్ మండల శాఖ తరుపున నూతన విద్యాధికారికి స్వాగతం తెలుపుతూ ఘనంగా సన్మానించారు. మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.బుగ్గరాములు మాట్లాడుతూ...మండలంలోని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలపై పరిష్కారం చూపాలని అలాగే మండలంలోని విద్యా విధానం అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, లక్ష్మణ్ నాయక్, శ్రీవాణి, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా ప్రెషర్స్‌డే వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): కందుకూరు మండలం నేదునూరు మోడల్ స్కూల్‌లో ప్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సుంకరి రమేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులతో వారి సృజనాత్మకతను వెలికితీసి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ మాట్లాడుతూ..విద్యాపరంగా నెరవేరే ప్రయాణం,దీనితో కొత్త స్నేహాన్ని అందుకుంటారని అన్నారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మీర్పేట్ 27వ డివిజన్లో బిజెపి సభ్యత్వ నమోదు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 25): 177, 182 బూతులలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం. మహేశ్వరం నియోజక వర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో 177, 182, బూతులలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రవాదుల నిలబెట్టిన ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా బిజెపి సభ్యత్వాన్ని తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రతి కుటుంబంలో అందరూ ఆసక్తిగా వారి ఫోన్ల నుండి భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని ఇది చాలా ఆనందించదగ్గ విషయమని బిక్షపతి చారి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్రాజ్,ఎర్రగడ్డ రమేష్, మండల చందు,రామోజీ,భాస్కర్ చారి,నా రోజు అశోక్ చారి,దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## వర్షానికి ఇల్లు కూలి నిరాశ్రయులైన దళిత కుటుంబీకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మాడ్గుల మండలం అన్నెబోయిన్‌పల్లిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఇదే గ్రామానికి చెందిన పోలె రాములమ్మ అనే దళిత కుటుంబీకుల రేకుల పైకప్పుతో ఉన్న మట్టిగోడలు కూలిపడ్డాయి. రాములమ్మ భర్త గోపయ్య గతకొన్నేండ్ల కిందట మృతిచెందడంతో తన కుమార్తెతో కలిసి ఇంటిముందరిభాగంలో తాటికమ్మలతో ఏర్పాటుచేసుకున్న తాత్కాలిక ఆవాసం “సపారం ”లో నిద్రిస్తుండగా వర్షానికి ఒక్కసారిగా మట్టిగోడలు కూలిపడడంతో రాములమ్మ, తన కుమార్తెతో కలిసి పొరుగు ఇంట్లో తలదాచుకున్నట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోలె కళయాదయ్య తెలిపారు. భారీ వర్షానికి ఇంటి గోడలు కూలిపడి నిరాశ్రయులైన నిరుపేద దళిత కుటుంబానికి అండగా నిలిచి వెంటనే డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కళయాదయ్య కోరారు.

